సాక్షి బాపట్ల

బుధవారం, 10, మే, 2023





## 12 నుంచి హనుమత్ జయంతి

విజయవాడ కల్చరల్: 12 నుంచి మూడు రోజులపాటు విజయవాడలో హనుమత్ జయంతి నిర్వహిస్తున్నట్లు ధర్మప్రచార పరిషత్ ప్రోగ్రాం ఇన్‌చార్జి ప్రసాద్ తెలిపారు.



## నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: స్థానిక మార్కెట్‌యార్డులో మంగళవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1500, గరిష్ట ధర రూ.3,800, మోడల్ ధర రూ.2,300 వరకు పలికింది.



## మహాయజ్ఞం ఏర్పాట్ల పరిశీలన

విజయవాడ స్పోర్ట్స్: ఇందిరాగాంధీ స్టేడియంలో ఈనెల 12 నుంచి 17వ తేదీ వరకు జరిగే రాజశ్యామలయజ్ఞం ఏర్పాట్లనుమంత్రి కొట్టు సత్యనారాయణ పరిశీలించారు.

### న్యూస్‌రీల్

## నేడు సాక్షి ఆధ్వర్యంలో ఉచిత చెస్ శిక్షణ

గుంటూరు వెస్ట్: క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో సాక్షి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి స్థానిక బ్రాడీపేట 3/11 మాస్టర్‌మైండ్స్ బాలాజీ క్యాంపస్ (వజ్రం హోటల్ వెనుక)లో ఉచిత ప్రత్యేక చెస్ శిక్షణ కార్యక్రమం జరగనుంది. మాస్టర్‌మైండ్స్ సౌజన్యంతో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో పేరొందిన శిక్షకులచే మెలకువలు నేర్పుతారు. అయితే ఎవరి చెస్ బోర్డ్ వారే తెచ్చుకోవాల్సి ఉంటుంది. వయోపరిమితి లేదు. ముందుగా వచ్చిన 30 మందికి మాత్రమే అవకాశం. ఉచితంగా శిక్షణనివ్వడంతోపాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్, ప్రోత్సాహక బహుమతి కూడా ఇవ్వడం జరుగుతుంది. పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు అంజిబాబు సెల్ నెంబర్ 92484 45648 సంప్రదించగలరు.

## సహకార సంఘాలు బలోపేతం చేయాలి

ఏపీ సహకార యూనియన్ రాష్ట్ర చైర్మన్ రాఘవరెడ్డి




కొరిటిపాడు (గుంటూరు): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్)ను బలోపేతం చేయాలని ఆంధ్రప్రదేశ్ సహకార యూనియన్ రాష్ట్ర చైర్మన్ డి.రాఘవరెడ్డి సూచించారు. స్థానిక బ్రాడీపేటలోని జీడీసీసీ బ్యాంక్ సమావేశ మందిరంలో పీఏసీఎస్ చైర్‌పర్సన్లు, సీఈఓలకు మంగళవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులకు సకాలంలో పంట రుణాలు అందించడంతో పాటు రైతులకు విస్తృత సేవలు అందించాలన్నారు. జిల్లా సహకార అధికారి వీరాచారి మాట్లాడుతూ రైతుల ప్రతినిధులుగా ఉన్న పీఏసీఎస్ చైర్‌పర్సన్స్ రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ సీఈఓ టి.కృష్ణవేణి, ఆప్కాబ్ ప్రతినిధి కె.విజయలక్ష్మి, సహకారశాఖ అధికారులు నిర్మల, ఎం.రామ్మోహన్, కోటేశ్వరరావు, వేదాంత రెడ్డి, పీఏసీఎస్ చైర్‌పర్సన్స్, సీఈఓలు పాల్గొన్నారు.

## నేడు పాలిసెట్-2023

గుంటూరు నగరంలో 14 కేంద్రాలు, 5,383 మంది విద్యార్థులు

గుంటూరు ఎడ్యుకేషన్: పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశానికై బుధవారం జరగనున్న పాలిసెట్-2023కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరగనుండగా, విద్యార్థులను ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా దరఖాస్తు చేసిన 5,383 మంది విద్యార్థులకు గుంటూరు నగర పరిధిలోని వివిధ విద్యాసంస్థల్లో 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు హాల్ టిక్కెట్, బాల్ పాయింట్ పెన్, హెచ్‌బీ పెన్సిల్, ఎరేజర్, షార్పనర్ వైట్ తీసుకుని వెళ్లాలని, ఇవి మినహా సెల్‌ఫోన్, కాలిక్యులేటర్ వంటి ఎల్రక్టానిక్ పరికరాలు అనుమతించబోమని పాలిసెట్-2023 గుంటూరు జిల్లా సమన్వయకర్త తాళ్లూరి శేఖర్ పేర్కొన్నారు. పాలిసెట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, వైద్య సేవలతో పాటు విద్యుత్ సరఫరాలో అవాంతరాలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసీ అధికారులు ఆయా రూట్లలో బస్సులను నడపనున్నట్లు తెలిపారు.

## యార్డులో 1,03,067 బస్తాల మిర్చి విక్రయం



కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 98,220 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 1,03,067 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నెంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.22,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగి, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.24,000 వరకు పలికింది. తాలు రకం మిర్చికి రూ.6,000 నుంచి రూ.13,500 వరకు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 59,204 బస్తాలు మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

# ఆరోగ్యం వెరీ 'గుడ్డు'

**సంపూర్ణ పోషణపై జగనన్న సర్కారు దృష్టి**

- గర్భిణులు, బాలింతల చిన్నారులకు లబ్ధి
- అంగన్‌వాడీల ద్వారా రోజుకు 76,581 గుడ్లు
- పోషకాహార లోపం నియంత్రణకు నిత్యం పర్యవేక్షణ



రాజీవ్ గాంధీ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో.. (ఫైల్)



యడవర్రులోని అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్లు తింటున్న చిన్నారులు (ఫైల్)

బాపట్ల అర్బన్: చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరేళ్ల లోపు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తోంది. ఇందులో ప్రధానంగా నాణ్యమైన కోడిగుడ్లను క్రమం తప్పకుండా పంపిణీ చేస్తున్నారు.

### పేదలపై ప్రత్యేక శ్రద్ధ

పేదల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోంది. పోషకాహార లోపం నియంత్రణకు చర్యలు తీసుకుంటోంది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార పంపిణీ సమర్థవంతంగా చేస్తున్నారు. మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తున్నారు. అత్యంత పోషక విలువలు కలిగిన కోడిగుడ్లను చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు క్రమం తప్పకుండా చేరుస్తున్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో చిన్నారుల ఆరోగ్యం కూడా ఒకటి. ఏడు నెలల నుంచి పిల్లలు మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంలో భాగంగా రోజుకు ఒక కోడిగుడ్డు నెలకు గరిష్ఠంగా 25 చొప్పున చిన్నారులకు అయితే పాలు రోజుకు 100 మిల్లీ లీటరు చొప్పున నెలలో సగటున 25 రోజులకు 2.5 లీటర్లు గర్భిణులు, బాలింతలకు రోజుకు 200 మిల్లీ లీటర్లు చొప్పున నెలకు 5 లీటర్లు అందిస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అయితే గర్భిణులు, బాలింతలు ప్రీస్కూల్ (మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు) పిల్లలకు నెలకు సగటున 16 కోడిగుడ్లు ఏడు నెలల నుంచి మూడేళ్లలోపు చిన్నారులకు ఎన్ని చొప్పున గుడ్లు ఇచ్చేవారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక మాతా శిశు సంరక్షణకు పెద్దపీట వేసింది. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు కోడిగుడ్లను నెలకు 25 ఇస్తుంది.

**అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కోడిగుడ్ల వినియోగం**

| కేటగిరి | లబ్ధిదారుల సంఖ్య | నెలకు కోడిగుడ్లు |
|---|---|---|
| 7 నెలలు – 12 నెలల మధ్య | 8,201 | 20,50,25 |
| 1 నుంచి 3 సంవత్సరాలోపు | 31248 | 7,81,200 |
| 3–6 ఏళ్ల మధ్య పిల్లలు | 20,269 | 5,06,725 |
| గర్భిణులు | 8,584 | 2,14,600 |
| బాలింతలు | 8,279 | 2,06,975 |

### ఏడాదికి 2.29 కోట్ల గుడ్ల వినియోగం

జిల్లాలో 1,888 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలోని గర్భిణులు, బాలింతలు ఏడు నెలల నుంచి ఆరు లేపు చిన్నారులు 76,581 మంది ఉన్నారు. వీరందరికీ పోషకాహారంలో భాగంగా రోజుకు ఒక గుడ్డు చొప్పున నెలలో సగటున 25 రోజులకు 19,14,525 గుడ్లు అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్నారు. ఏడాదికి 2,29,74,300 కోడిగుడ్లవినియోగం జరుగుతుంది. కోడిగుడ్లతో పాటు చిన్నారులకు బాలామృతం మధ్యాహ్న భోజనం పాలు, బాలింతలకు సంపూర్ణ పోషణ కింద కిలో రాగి పిండి బెల్లం, వేరుశనగ చిక్కి, రెండు ఖర్జూరం 250 గ్రాములు చొప్పున సజ్జా జొన్నతోపాటు అటుకులు అందిస్తున్నారు.

### పోషణ్ అభియాన్ ద్వారా..

- ప్రతి శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఐసీడీఎస్ సిబ్బంది వెళ్లి న్యూట్రీషియన్ కౌన్సెలింగ్ ఇవ్వడం.
- హై రిస్క్ తనులకు ఐరన్ శుక్రోస్ ఎనీమియా వంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్య శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకోవడం
- ప్రసవ సమయంలో గర్భిణులకు కోవిడ్ లక్షణాలు ఉన్నాయేమో పరిశీలించి వారికి ప్రత్యేక ఆహారాన్ని అందించడం
- ప్రతి బుధ శనివారాల్లో చిన్నారులకు 100 శాతం టీకాలు వేయించేలా చూడడం
- ఆరేళ్లలోపు చిన్నారులు అందరికీ హిమోగ్లోబిన్ టెస్టులు చేయించడం

### నాణ్యమైన మెనూ

అంగన్‌వాడీ కేంద్రం మధ్యాహ్న భోజనం మెనూలో సీఎం జగన్ తీసుకొచ్చిన మార్పులు మాలాంటి పేదలకు వరంగా మారింది. జగనన్న సంపూర్ణ పోషణ కిట్లు కిలో రాగిపిండి, కిలో జొన్నపిండి, అటుకులు, కేజీ ఎండు ఖర్జూరం, కేజీ చిక్కి, 200 మిల్లీ లీటర్ల పాలతో పాటు మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు లాంటి నాణ్యమైన పోషక ఆహారం అందిస్తున్నారు.

– అంగన్‌వాడీ కేంద్రం, రాజీవ్ గాంధీనగర్, బాపట్ల

### క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ

పాలు గుడ్లు వంటివి ఇచ్చే రేషన్ కోటా ఈ ప్రభుత్వం భారీగా పెంచింది. కోడిగుడ్ల సరఫరాలో కొత్త మెగా వ్యవస్థను ఏర్పాటు చేసింది పాల ప్యాకెట్లు మొదలుకొని నిత్యావసరాల వరకు గొడౌన్లకు రాగానే మొబైల్‌కు మెసేజ్ రావడం ఆ తర్వాత వాటిని తీసుకురావడంపై సాంకేతికంగా నిఘా పెరిగింది. దీనివల్ల చిన్నారులు బాలింతలు గర్భిణుల పౌష్టికాహార సరఫరాలో లోపాలు దాదాపుగా సమసి పోయాయి.

–ఉమా, ప్రాజెక్ట్ డైరెక్టర్, ఐసీడీఎస్, ఎస్‌ఎఫ్‌ఏసీ, బాపట్ల

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

పార్కింగ్ స్థలాన్ని పరిశీలించిన ఎంపీ



నిజాంపట్నంలో పార్కింగ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు

నిజాంపట్నం: వైఎస్సార్ మత్స్యకార భరోసా నగదు పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 15వ తేదీ నిజాంపట్నంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు జాయింట్ కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. నిజాంపట్నంలో మంగళవారం పర్యటించి సీఎం సభాస్థలి ప్రాంగణాన్ని, హెలీప్యాడ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ఆయాశాఖల అధికారులు చేపట్టవల్సిన పనులపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో రేపల్లె ఆర్డీవో పార్థసారధి, ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరనాధబాబు, జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో నాగలక్ష్మి, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**

15వ తేదీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిజాంపట్నం రానున్న సందర్భంగా అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి వేలాది సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉంది. అయితే వాహనాల్లో తరలివచ్చే ప్రజలకు పార్కింగ్ ఏ ప్రాంతంలో స్థలాన్ని కేటాయించాలి అనే విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులతో, అధికారులతో చర్చించి పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. భారీ స్థాయిలో వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులున్నారు.

## ప్రతిష్టాత్మక కార్యక్రమం... 'జగనన్నకు చెబుదాం'



కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్‌విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ పోతుల సునీత, జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్ తదితరులు

- ప్రతి సమస్యను పరిష్కరించేందుకే..
- శాసన మండలి చీఫ్‌విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి

బాపట్ల: రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించడానికి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని శాసనమండలి చీఫ్‌విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లో శాసనమండలి చీఫ్‌విప్ డాక్టరు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేయలని, రాష్ట్రంలో ప్రజలు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ, రెవెన్యూ అంశాలకు సంబంధించిన సమస్యల గురించి 'జగనన్నకు చెబుద్దాం 'కాల్ సెంటర్ 1902 కుఫోన్ చేయాలన్నారు. రాష్ట్రంలో స్పందన కార్యక్రమం ధీటుగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని అమలు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ ఐఏఎస్ అధికారి కాటమనేని భాస్కర్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, పోతుల సునీత, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి, సి.పి.ఓ భరత్ కుమార్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, డి.పి.ఓ రమేష్, మత్స్యశాఖ జె.డి సురేష్, ఆర్.టి.ఓ చంద్రశేఖర్ రెడ్డి, డి.ఎస్.ఓ విలిమ్స్, డి.ఎం శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## కామాంధుడికి యావజ్జీవ శిక్ష

చీరాల: బాలికపై అత్యాచార కేసులో వ్యక్తికి యావజ్జీవ కారాగార జైలు శిక్షను విధిస్తూ న్యాయమూర్తి మంగళవారం తీర్పును వెలువరించారు. వివరాల్లోకి వెళితే..

గతేడాది జనవరి 4న వేటపాలెంలోని మంకెన వారిపాలెంలో మూడో తరగతి చదువుతున్న బాలికను ఇంటి సమీపంలో ఉండే మంకెన జయరావు తన ఇంట్లోకి పిలిచి బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక తనపై జరిగిన లైంగిక దాడిని గురించి చిన్నమ్మకి చెప్పింది. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. బాలిక చిన్నమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేటపాలెం ఎస్సై జి.సురేష్ కేసు నమోదు చేశారు. అప్పటి చీరాల డీఎస్పీ పీ శ్రీకాంత్ దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. కేసును ఒంగోలు 2వ ఏడీజే, పోక్సో కోర్టులో విచారణకు రాగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్వీయ పర్యవేక్షణలో చీరాల రూరల్ సీఐ మల్లికార్జునరావు, వేటపాలెం ఎస్సై జి.సురేష్, కోర్టు కానిస్టేబుల్ ఎస్కే కరిముల్లాలు సాక్షులను కోర్టులో హాజరుపరిచారు.

స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేవీ రామేశ్వరరెడ్డి కోర్టులో వాదించి నిందితుడిపై నేరాన్ని నిరూపించారు. ఒంగోలు 2వ ఏడీజే, ఫోక్సో కోర్టు న్యాయమూర్తి ఎంఏ సోమశేఖర్ మంగళవారం నిందితుడు మంకెన జయరావుకు యావజ్జీవ కారాగార జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. అలాగే బాధితురాలికి చదువు, ఇతర అవసరాల నిమిత్తం రూ.2 లక్షలు, ముద్దాయి చెల్లించే జరిమానా డబ్బు కూడా బాధితురాలికి ఇవ్వమని ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్పీ జిందాల్ మాట్లాడుతూ డీజీపీ ఆదేశాల మేరకు బాలికలపై, మహిళలపై జరుగుతున్న నేరాలను వేగంగా దర్యాప్తు చేసి నిర్ణీత గడువులోపు సంబంధిత కోర్టులో చార్జిషీటు దాఖలు చేసి విచారణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. మహిళలు, బాలికలపై చెడు ఉద్దేశంతో ప్రవర్తించే వారిని ఉపేక్షించేది లేదన్నారు. కేసులో ముద్దాయికి జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకున్న పోలీసు సిబ్బందిని అభినందించారు.

## లేఅవుట్లలో పనులను వేగవంతం చేయాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి**

మంగళగిరి: సీఆర్‌డీఏ పరిధిలోని పేదలకు కేటాయించిన నివేశన స్థలాల్లో చేపట్టిన లేఅవుట్‌ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. మంగళవారం ఆమె అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి నగర పరిధిలోని నిడమర్రులో పేదలందరికీ కేటాయించిన లేఅవుట్ అభివృద్ధి పనులను పరిశీలించారు.

ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తయిన నేపథ్యంలో అంతర్గత రహదారుల ఏర్పాటు, ఇంటి స్థలాల మార్కింగ్, స్టోన్ ప్లాంటేషన్, సంబరింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల నిర్వహణను లేఅవుట్ ప్రత్యేక అధికారులు రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ నిర్దేశిత సమయంలో సక్రమంగా పనులు పూర్తయ్యేలా ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. లే అవుట్ల పరిశీలనా కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు సాయిశ్రీ, సీఆర్‌డీఏ, రెవెన్యూ, సర్వే, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యత.. ఘన చరిత్ర

**వేటపాలెం జీడిపప్పుకు ప్రత్యేక గుర్తింపు**

- పరిశ్రమల్లో రెండు వేల మందికి పైగా ఉపాధి
- గ్రేడింగ్ పనుల్లో మహిళలే కీలకం
- దేవరపల్లి పప్పు అక్రమ వ్యాపారంతో ప్రభుత్వ ఆదాయానికి నష్టం



జీడి పప్పు పొట్టును ఒలుస్తున్న మహిళలు

వేటపాలెం: మండల కేంద్రం వేటపాలెం అంటే ముందుగా గుర్తుకొచ్చేది జీడిపప్పు పరిశ్రమ. దాదాపు వందేళ్ల చరిత్ర కలిగి, నాణ్యతకు పెద్దపీట వేస్తూ ఇప్పటికీ రాణిస్తుండటం విశేషం. ఇక్కడ రూ.కోట్లలో వ్యాపారం జరుగుతుంది. విదేశీ మారకద్రవ్యం కూడా ఈ పరిశ్రమ ద్వారా లభిస్తుంది. ఇందులో ఉపాధి పొందే రెండు వేలమందిలో సగం మంది మహిళలే ఉంటారు. పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా.. పరోక్షంగా రెండు వేల పైగా ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం వేటపాలెంలో 40 జీడి పప్పు షాపులున్నాయి. వీటిల్లో ప్రతి నెలా దాదాపు 2 నుంచి 3 వేల బస్తాలు జీడి గింజలు ప్రాసెస్ చేస్తుంటారు.

**ప్రస్తుతం జీడి పప్పు ధరలు (కేజీ)**

| రకం | రూ. |
|---|---|
| స్పెషల్ జంబో | 1,000 |
| 240 జంబో | 770 |
| 320 అమెరికన్ | 690 |
| డబ్ల్యూ 400 | 640 |
| బద్ద | 720 |
| అరగుండు | 610 |
| ముక్క | 580 |

**మహిళలకు ఉపాధి..**

ముడి జీడి గింజలను వెస్ట్ గోదావరి జిల్లా ప్రాంతంలోని తుని, పలాసా చుట్టు పక్కల గ్రామాల నుంచి కొనుగోలు చేసి వేటపాలెం తరలిస్తారు. అక్కడ నుంచి తెచ్చుకొన్న గింజలను జీడి పప్పు ఫ్యాక్టరీలో కాల్చి పప్పును వేరు చేస్తారు. ఈ పప్పుపై ఉండే పలుచటి పొర తొలగించాల్సి ఉంటుంది. ఇది చాలా ఓపికగా నేర్పుగా చేయాల్సి ఉంటుంది. అందుకే కేవలం మహిళలే చేస్తుంటారు. పెద్ద యూనిట్ షాపుల్లో 20 నుంచి 25 మంది మహిళలు ప్రతి రోజూ పని చేస్తుంటారు. జీడి పప్పు ఫ్యాక్టరీలో మరి కొందరు మహిళలు, పురుషులు పనిచేస్తుంటారు.

**అందుబాటులోకి నూతన టెక్నాలజీ..**

కాలానుగుణంగా పరిశ్రమలో కొత్త రూపు సంతరించుకుంటోంది. గతంలో జీడి గింజలను ఫ్యాక్టరీలో కాల్చి పప్పు బయటికి తీసి గ్రేడింగ్ చేసేవారు. అయితే ఈ పద్ధతితో ఫ్యాక్టరీల వద్ద కాలుష్యం వస్తుందని దానికి ప్రత్యామ్నాయం తీసుకొచ్చారు. స్టీమ్ (ఆవిరి)తో గింజలు ఉడకబెట్టి జీడి పప్పు వేరు చేసే యంత్రాలు వచ్చాయి. ప్రస్తుతానికి ఇటువంటి యూనిట్‌లు సగం మంది యజమానుల వద్ద ఉన్నాయి. వీటితో పాటు జీడిపప్పు పాకం, చిక్కీలు, ఐస్‌క్రీమ్‌లో వాడే నట్‌లు వంటి అనుబంధ పరిశ్రమల్లో మరో కొంత మంది ఉపాధి పొందుతున్నారు.

**దేవరపల్లి జీడి పప్పు దిగుమతితో..**

దేవరపల్లిలో తక్కువ ధరలకు కొనుగోలు చేసిన తక్కువ రకం జీడి పప్పును ఎటువంటి అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అక్రమంగా వేటపాలెం తరలించి ఇక్కడ తక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. దేవరపల్లి, తుని చుట్టు పక్కల ప్రాంతాల్లో జీడి పప్పు ఫ్యాక్టరీలు పుట్ట గొడుగుల్లా వెలిశాయి. అక్కడ అటవీ ప్రాంతంలో జీడి తోటలు విస్తారంగా ఉంటాయి. ఈ తోటల నుంచి కూలీలు జీడి గింజలు సొంతంగా సేకరించుకొని అక్కడ జీడిపప్పు ఫ్యాక్టరీల్లో వాటిని కాల్చి ముడి జీడి పప్పుగా మార్చి తక్కువ ధరకు విక్రయిస్తుంటారు. కిలో ముడి జీడి పప్పు దేవరపల్లి, తుని ప్రాంతంలో రూ.500 లభిస్తుంది. దేవరపల్లిలో జీడిపప్పు వ్యాపారాలు నిర్వహించే చిన్న వ్యాపారులు ప్రభుత్వానికి ఎటువంటి పన్నులు చెల్లించరు. చిన్న గోతాల్లో రైళ్ల ద్వారా కార్లు, వ్యాన్ల ద్వారా వేటపాలెం తరలించి ఇక్కడ విక్రయిస్తుంటారు. ఈ పప్పు అంతగా నాణ్యత లేకపోవడంతో ఇక్కడ తయారయ్యే నాణ్యమైన పప్పులు కల్తీ చేసి విక్రయిస్తున్నారు. దీనివల్ల వేటపాలెంలో తయారవుతున్న నాణ్యమైన జీడిపప్పుకు డిమాండ్ పడిపోయిందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇక్కడ ఉన్న ప్రతి ఫ్యాక్టరీకి ప్రభుత్వ లైసెన్సులు ఉంటాయి. ప్రభుత్వ నిబంధన మేరకు ట్యాక్స్‌లు కడుతూ వ్యాపా రాలు నిర్వహిస్తుంటారు. దీంతో దేవరపల్లి నుంచి ఎదురవుతున్న పోటీ దెబ్బకి ఇక్కడ వ్యాపారులు లాభాలు లేక దుకాణాలు మూసి వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### నాణ్యమైన జీడి పప్పుకు పేరు



వేటపాలెంలో దాదాపు 90 సంవత్సరాలుగా జీడి పప్పు పరిశ్రమలున్నాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు నాణ్యతలో వేటపాలెం పేరొందింది. ప్రస్తుతం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే సరుకుతో కొంత ఇబ్బందికరంగా ఉంది.

– పి.సుబ్బారావు, వ్యాపారి

### 25 సంవత్సరాలుగా ఉపాధి పొందుతున్నా



నా చిన్నతనం నుంచి జీడి పప్పు పని చేస్తున్నా. సంవత్సరానికి 8 నెలలు పని ఉంటుంది. కుటుంబ పోషణకు సరిపోతుంది.

– బి.జ్యోతి, వేటపాలెం

### మరో పని తెలియదు



జీడి పప్పు షాపులో పని చేస్తుంటాను. మరో పనికి వెళ్లను. దాదాపు 30 సంవత్సరాలుగా ఇదే పని. మహిళలే ఎక్కువ ఈ పనిలో ఉంటారు.

– బి.సీతారావమ్మ, వేటపాలెం

## 'పెట్రో' ఉత్పత్తులపై అవగాహన

**తాడేపల్లిరూరల్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చమురు, గ్యాస్ సంరక్షణపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. తాడేపల్లి హెచ్‌పీసీఎల్ విజయవాడ రిటైల్ ప్రాంతీయ కార్యాలయం వద్ద నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి చమురు పరిశ్రమ రాష్ట్రస్థాయి కో–ఆర్డినేటర్ జె. సంజయ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.కమలాకర్‌బాబు హాజరయ్యారు. సంజయ్ కుమార్ మాట్లాడుతూ సక్షం–2023 కింద పాఠశాలలు, కళాశాలల్లో గ్రూప్‌టాక్, డిబేట్లు, వాల్ పెయింటింగ్‌లు, రైతులు మరియు ట్రక్ డ్రైవర్లతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.కమలాకర్‌బాబు మాట్లాడుతూ పెట్రోలియం ఉత్పత్తులపై ప్రజల అవగాహనలో మార్పు రావా లని ఆశిస్తున్నామన్నారు. సంప్రదాయేతర వన రులు 2070 నాటికి నెట్‌జీరో సాధించడానికి కాలుష్యం, కార్బన్ ఉద్గారాలు తగ్గించేలా ప్రణాళిక రూపొందించామని అన్నారు. ఎలక్ట్రికల్ వాహనాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో వాల్ పెయింటింగ్‌ల్లో విజేతలకు గ్రాఫిటీ అవార్డు, గ్రూప్‌టాక్, డిబేట్లు, వాల్ పెయింటింగ్‌లో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేశారు.

## ఇక్బాల్ మసీదు స్వాధీనం

**లక్ష్మీపురం:** గుంటూరు నగరంలోని తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఇక్బల్ మసీదును ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ముఖ్యకార్య నిర్వాహణ అధికారి ఆదేశాల మేరకు వక్ఫ్ బోర్డు ఆధీనంలో తీసుకున్నట్లు జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ముక్తార్ బాషా మంగళవారం తెలిపారు. మసీదు కమిటీ అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న జుబేర్ ఖాన్ నుంచి మసీదు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వ నిబంధనలు మేరకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇక నుంచి మసీదుకు సంబంధించిన వ్యవహారాలన్నీ వక్ఫ్‌బోర్డు పూర్తిగా బాధ్యత వహిస్తుందని వివరించారు. మసీదుకు సంబంధించిన అద్దెదారులకు, ఇప్పటికి నోటీసులు కూడా జారీ చేసి తెలియపరచడం జరిగిందని తెలిపారు. ఎవరికైన ఎటువంటి అవసరం వచ్చిన 8374999586ను నేరుగా సంప్రదించాల్సిందిగా కోరారు. మసీదును స్వాధీనం చేసుకున్న ప్రక్రియలో జిల్లా వక్ఫ్‌బోర్డు కమిటీ అధ్యక్షులు జిలానీ, కార్యదర్శి సమీవుల్లా పాల్గొన్నారు.

# పారదర్శకంగా సంఘాల నిర్వహణ

- డ్వాక్రా సంఘాల లెక్క పక్కాగా
- లోకోస్ యాప్ ద్వారా సంఘాల వివరాలన్నీ ఒకేచోట
- మే నుంచి అమలుకు చర్యలు

| | |
|---|---|
| జిల్లాలో వైకేపీ సంఘాలు : | 33,241 |
| సంఘాల సభ్యులు : | 3,38,305 |



శిక్షణ ఇస్తున్న డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బొంత అర్జున్‌కుమార్

**బాపట్లఅర్బన్:** గుంటూరు నగరానికి చెందిన సునీత వివాహమై బాపట్ల పట్టణానికి వచ్చింది. అక్కడ తాను డ్వాక్రా సంఘాల్లో అప్పటికే నమోదై ఉంది. గ్రూప్‌లో ఖాళీ ఉండటంతో ఇక్కడ కూడా తన పేరులో నమోదు చేసుకుంది. ఈ క్రమంలో రెండు గ్రూపుల్లోనూ ఆమె రుణం పొందింది. రెండు చోట్ల జగనన్న ఆసరా వంటి పథకాల లబ్ధి పొందుతుంది. ఇకపై ఇలాంటి డబుల్ గేమ్‌లకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. దీనికోసం లోకస్ అనే యాప్ రూపొందించింది. వివరాలు ఇలా

**ప్రతి మహిళకూ పట్టాభిషేకం**

ఇప్పటివరకు రాష్ట్ర డ్వాక్రా సంఘాలకు ఇచ్చే రుణాల వివరాలు నమోదు చేస్తోంది. దీనికి సంబంధించి ఈకేవైసీలు పూర్తి చేస్తుంది. వివిధ యాప్‌ల వినియోగంతో సాంకేతికంగా ఇబ్బందులు తలెత్తడంతో కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తయారుచేసిన లోకోస్ యాప్ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా ఇందిరా క్రాంతి సంఘాల్లో సభ్యుల వివరాలు, వారు తీసుకునే రుణాలు, సంఘ కార్యకలాపాలు, సమావేశాలు వంటి వివరాలను నమోదు చేయనున్నారు. లోకోస్ యాప్ మే నెల నుంచి అందుబాటులోకి రానున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.

**పూర్తి పారదర్శకత**

లోకోస్ యాప్ ద్వారా డ్వాక్రా సంఘాల నిర్వహణ ఇకపై పూర్తి పారదర్శకతతో ఉండనుంది. ఎవరైనా మహిళలు రెండు గ్రూపులలో సభ్యులు ఉంటే యాప్ ద్వారా వెంటనే కనుగొనేందుకు వీలు పడుతుంది. అదేవిధంగా రుణాల మంజూరులోనూ వారి ఆర్థిక పరిస్థితిని అంచనా వేసుకొని మంజూరు చేసే అవకాశం ఉంటుంది. మరోవైపు డ్వాక్రా మహిళల కుటుంబ పరిస్థితులు, వారి పిల్లల విద్యా వ్యవహారాల వంటివి యాప్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుంది. తద్వారా మహిళలకు ప్రభుత్వం ద్వారా ఎలాంటి చేయూత అందించాలో ప్రణాళిక రూపొందించుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

**పూర్తయిన శిక్షణ**

లోకోస్ యాప్ వినియోగంపై ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో రిసోర్స్‌పర్సన్‌లకు శిక్షణ ఇచ్చారు. వీరు ఆయా జిల్లాలోని మండల క్షేత్రస్థాయి అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ ద్వారా యాప్ వినియోగంపై పూర్తి అవగాహన ఉంటుందని క్రాంతి పథం అధికారులు చెబుతున్నారు.

### సమాచారమంతా ఒక్కచోటే..

లోకోస్ యప్ ద్వారా డ్వాక్రా సంఘాలలోని సమాచారం అంతా ఒక చోట లభ్యం కానుంది. డ్వాక్రా గ్రూపుల్లోని మహిళల ఆర్థిక పరిస్థితి, వారి కుటుంబ వ్యవహార పరిస్థితి తెలుసుకునేందుకు యాప్ ద్వారా వెసులుబాటు కలిగి ఉంటుంది. వీరికి ప్రభుత్వం ఏవిధమైన సహాయం అందిస్తుందో ఆ వివరాలు అన్ని ఒకచోటే తెలుసుకునే వెసులుబాటు కలుగుతుంది.

– బొంత అర్జున్‌కుమార్,
డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్, బాపట్ల

## రాష్ట్ర చెస్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**గుంటూరు వెస్ట్(క్రీడలు):** జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఏటీ అగ్రహారంలో జిల్లా సీనియర్ ఓపెన్, ఉమెన్స్ చెస్ పోటీలు ముగిశాయి. సీనియర్ ఓపెన్ విభాగంలో ఎం.మహేంద్ర తేజ, ఆర్.ఆదిత్య, బి.కిరణ్, కె.సౌగంధి. ఉమెన్స్ విభాగంలో ఏ నాగశివ సాయి దివ్య, వి.మోహిత్, కె.వైష్ణవి, సి.హెచ్.రాధిక తొలి నాలుగు స్థానాలు గెలుపొందారు. పోటీల నిరాహకుడు షేక్ అబ్దుల్ నబి మాట్లాడుతూ ఎంపికై క్రీడాకారులు ఈ నెల 26న విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. అనంతరం విజేతలకు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు సి.హెచ్.రవీంద్రరాజు, కోచ్ షేక్ నబిలు బహుమతులు అందజేశారు.

## ఎన్నారై వివాహాలపై పూర్తి సమాచారం అవసరం

**మహిళ కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ**




**ఏఎన్‌యూ:** ఎన్నారై వివాహాల విషయంలో పిల్లల తల్లిదండ్రులు వాస్తవాలు తెలుసుకుని నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. ఏపీ సీఐడీ విభాగం ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో 'ఎన్‌ఆర్‌ఐ వివాహ అంశాలలో భారతీయ మహిళల హక్కులపై సామాజిక– చట్టపరమైన సాధికారిత' అనే అంశంపై మంగళవారం సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వాసిరెడ్డి పద్మ ప్రసంగిస్తూ ఎన్నారై వివాహాల సమస్యల పరిష్కారానికి మహిళా పోలీసులు, వలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు. ఎన్నారై వివాహాల విషయంలో తల్లిదండ్రులు అవగాహనతో సమస్య పరిష్కారానికి, ఫిర్యాదులు చేయడానికి ముందుకు వస్తున్నారన్నారు. ఎన్నారై వివాహాల విషయంలో అవగాహన, ముందస్తు సమాచారం కోసం తల్లిదండ్రులు అవసరమైతే ఆయా దేశాల్లో ఉన్న తెలుగు అసోసియేషన్ వారి సహకారం తీసుకోవాలన్నారు. అదేవిధంగా వివాహం అనంతరం చట్టబద్ధత కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. స్వదేశంలో గానీ, విదేశాల్లో గాని ఏ విధమైన సాంప్రదాయంలో వివాహం జరిగినా వెంటనే ఎంబసీలో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఎన్నారై వివాహాలకు సంబంధించి చట్టాల విషయంలో మహిళల భద్రత, సాధికారతపై చర్చ జరగాలన్నారు. కార్యక్రమంలో ఏపీసీఐడీ ఏడీజీ ఎన్.సంజయ్, జాతీయ మహిళా కమిషన్ సంయుక్త కార్యదర్శి ఎ.అశోలి చలై, ఏపీ సీఐడీ ఎస్పీ కేజీవీ సరిత, ఏపీ ప్రభుత్వ సలహాదారు, ఏపీఎన్‌ఆర్‌టీ సొసైటీ అధ్యక్షుడు వెంకట్ ఎస్.మేడపాటి, సీఐడీ న్యాయసలహాదారు ఎం.లక్ష్మణరావు, సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగ అధ్యాపకురాలు ఆచార్య సరస్వతి రాజు అయ్యర్, లీగల్ స్టడీస్ అధ్యాపకురాలు డాక్టర్ శ్రీగౌరి ప్రసంగించారు.

## విశ్రాంత సైనికులపై ప్రత్యేక శ్రద్ధ

**మేజర్ జనరల్ రాకేష్ మనోచ**



మాజీ సైనికునితో మాట్లాడుతున్న మేజర్ జనరల్ రాకేష్ మనోచ

**గుంటూరు ఎడ్యుకేషన్:** మాజీ సైనికులతో పాటు వారి కుటుంబాల సాంఘిక భద్రత, సంక్షేమం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు ఆంధ్ర, తెలంగాణ సబ్ ఏరియా కమాండింగ్ అధికారి మేజర్ జనరల్ రాకేష్ మనోచ పేర్కొన్నారు. మంగళవారం శ్యామలానగర్‌లోని మాజీ సైనికుల ఆరోగ్య సేవ కేంద్రాన్ని సందర్శించిన మనోచ ఇటీవల ఏర్పాటు చేసిన ఫార్మసీ, ఫిజియోథెరపీ విభాగాలను, సైనికుల విశ్రాంతి హాలును పరిశీలించారు. క్యాంటీన్ ద్వారా సైనికులకు అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం హిందూ కళాశాల ఎదురుగా ఉన్న జిల్లా మాజీ సైనిక సంక్షేమ కార్యాలయాన్ని సందర్శించి అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేజర్ జనరల్ రాకేష్ మనోచ మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా ఉన్న 30వేల మంది విశ్రాంతి సైనికుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తామని, సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఎన్‌సీసీ గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్.ఎం.చంద్రశేఖర్, ఆరోగ్య కేంద్ర పరిపాలనాధికారి కల్నల్ సుధాకర్, ఎన్‌సీసీ క్యాంటీన్, సబ్ ఏరియా క్యాంటీన్ మేనేజర్లు, విశ్రాంత సైనికుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులు ఆందోళన చెందవద్దు

- టికెట్ ధరలపై కేంద్రంతో మాట్లాడుతున్నాం
- త్వరలో సానుకూల నిర్ణయం వెలువడుతుంది
- రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారు ఎస్ఎం జియావుద్దీన్



**లక్ష్మీపురం:** పవిత్ర హజ్ యాత్రకు సంబంధించి సెంట్రల్ హజ్ కమిటీ నిర్ణయించిన టికెట్ ధరలపై హజ్ యాత్రికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారు ఎస్ఎం జియావుద్దీన్ తెలిపారు. స్థానిక బీఆర్ స్టేడియం వద్ద గల ఆయన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ కృషి మేరకు ఈ ఏడాది కొత్తగా విజయవాడను ఎంబార్కేషన్ పాయింట్‌గా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రం నుంచి హజ్ యాత్ర చేసే ముస్లింల సౌకర్యార్థం ఏర్పాటు చేసిందన్నారు. సెంట్రల్ హజ్ కమిటీ నిర్ణయించిన ధరలు అభ్యంతరకంగా ఉన్నాయన్నారు. హైదరాబాద్ నుంచి యాత్ర చేసేవారికి రూ.3.04 లక్షలు, విజయవాడ నుంచి యాత్ర చేసేవారికి రూ.3.88 లక్షల ధర నిర్ణయించడంతో ఆందోళన మొదలైందన్నారు. ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందని, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాతో పాటు రాష్ట్ర హజ్‌కమిటీ చైర్మన్ బి.గౌసుల్‌ఆజమ్‌లు ఢిల్లీలో సంబంధిత మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరుపుతున్నారన్నారు. టికెట్ ధరలను తగ్గించాలని, లేని పక్షంలో ఎంబార్కేషన్ పాయింట్‌ను మార్చేవిధంగా చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు కోరనున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల ప్రకారం కేంద్రమంత్రి స్మృతి ఇరానీని కలిసి ధరలు తగ్గించే విధంగా చర్యలు చేపట్టేందుకు వారిద్దరూ ఢిల్లీలోనే ఉన్నారని గుర్తు చేశారు. హజ్ యాత్రకు ధరలు నిర్ణయించేది సెంట్రల్ హజ్ కమిటీనేనని ఇందులో రాష్ట్ర కమిటీకి కాని, రాష్ట్ర ప్రభుత్వానికి గానీ ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. ముస్లిం సమాజం అభ్యున్నతి కోసం పాటు పడే ఈ ప్రభుత్వం హజ్ యాత్రికుల సౌకర్యార్థం ఎంత ఖర్చు చేయడానికైనా వెనుకాడదన్నారు. ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే హజ్‌యాత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాద న్నారు. ముస్లింలు ఎవరూ యాత్రకు సంబంధించిన ఏ విషయంలోనూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు.

# హైవేపై బ్యాటరీల లోడు లారీ బోల్తా



**యనమదల (ప్రత్తిపాడు):** హైవేపై వేగంగా వెళుతున్న బ్యాటరీల లోడు లారీ అదుపు తప్పి బోల్తా కొట్టిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. గుంటూరు వైపు నుండి ఎక్సైడ్ బ్యాటరీల లోడుతో చిలకలూరిపేట వైపు వెళుతున్న లారీ ప్రత్తిపాడు మండలం యనమదల జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో బ్యాటరీలు చెల్లాచెదురుగా రోడ్డుపై పడిపోయాయి. ఎవ్వరికీ ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. లారీ సిబ్బంది బ్యాటరీలను సురక్షితంగా పక్కన భద్రపరుచుకున్నారు. అయితే బ్యాటరీల లోడుతో లారీ వెస్ట్ బెంగాల్‌కు వెళుతున్నట్లు సమాచారం. ఘటనపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

## 17 నుంచి కొల్లూరులో వైఎస్సార్ స్మారక క్రికెట్ పోటీలు



క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున, పార్టీ శ్రేణులు

**కొల్లూరు:** దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు పారదర్శకంగా నిర్వహించి ప్రతిభావంతులైన యువ క్రికెటర్లను వెలుగులోకి తీసుకురావాలని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున ఆకాంక్షించారు. మంగళవారం కొల్లూరులోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఈనెల 17 నుంచి కొల్లూరు బాలుర, బాలికోన్నత పాఠశాలల క్రీడామైదానంలో వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మేరుగ చందన్‌నాగ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వైఎస్సార్ కప్ సీజన్–2 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్లను వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలసి ఆయన ఆవిష్కరించారు. ఆయన పోటీలలో తమ ప్రతిభను చాటుకోవాలని యువతకు సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ పోటీలలో పాల్గొనే జట్లు ఈనెల 13వ తేదీలోపు తమ జట్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. వేమూరు నియోజకవర్గం పరిధిలోని జట్లకు మాత్రమే పోటీలలో పాల్గొనే అర్హత ఉంటుందని, జట్లు నమోదు చేయించే సమయంలో ప్రతి క్రీడాకారుడి ఆధార్ కార్డు తప్పనిసరి అని తెలిపారు. పోటీలలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ. మూడు లక్షలు, రెండో బహుమతి రూ.2 లక్షలు, మూడో బహుమతి రూ.లక్ష చొప్పున నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఇతర వివరాలకు 7075727335, 8519912135 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, వేమూరు మార్కెట్ యార్డు చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, గాజుల్లంక సొసైటీ బ్యాంక్ చైర్మన్ తూము నాగేశ్వరరావు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సేరు శ్రీనివాసరావు, మాజీ సర్పంచి కట్టుపల్లి సోమయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు సింగం కృష్ణప్రసాద్, మాతంగి రత్నకుమార్, కనపర్తి మోహన్‌రావు, మేకతోటి ఏలియ్యా, గరిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



వలివేరులో మొక్కజొన్నను పరిశీలిస్తున్న మార్క్‌ఫెడ్ ఎండీ రాహుల్ పాండే

**వలివేరు(వేమూరు):** రైతులు పండించిన జొన్న, మొక్కజొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ పాండే తెలిపారు. వేమూరు నియోజకవర్గంలోని వలివేరు గ్రామంలో మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల జొన్న, మొక్కజొన్న పంటలు దెబ్బతినడంతో రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. వర్షాల వల్ల దెబ్బతిన జొన్న, మొక్కజొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మొక్కజొన్న పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించిందని తెలిపారు. మొక్కజొన్న క్వింటా రూ.1960 ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులకు తెలిపారు. అనంతరం వలివేరు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. రేపల్లె ఏడీఏ సత్తార్ మాట్లాడుతూ వర్షాల వల్ల దెబ్బతిన్న జొన్న, మొక్కజొన్న రైతులు తమ పేర్లు ఆర్బీకేలలో నమోదు చేయించుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ పందిపాటి ఏసు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గాదె శివరామ కృష్ణ, ఎంపీటీసీ ప్రవీణ్, డీసీఎంఎస్ శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ డీఎం కరుణ శ్రీ, జెన్నేయ్య, బి.ఆదాం బాబు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఎడ్ల బండలాగుడు ప్రదర్శన



పోటీలో భాగంగా బరువు లాగుతున్న ఎడ్లు

**నందిగామ:** మండలంలోని లింగాలపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీపేరంటాళ్ల అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలను పురస్కరించుకొని ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి బండలాగుడు ప్రదర్శన ఉత్సాహంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 2 పళ్ల విభాగంలో బండలాగుడు పోటీలు జరిగాయి. ఈ పోటీలలో మొత్తం 13 జతల ఎడ్లు పాల్గొన్నాయి. వాటిలో ఎనిమిది క్వింటాళ్ల బరువుతో 10 నిమిషాల వ్యవధిలో 3200 అడుగుల అత్యధిక దూరాన్ని లాగి పల్నాడు జిల్లా శావల్యాపురం మండలానికి చెందిన పరిమి అంజయ్య ఎడ్ల జత మొదటి స్థానంలో నిలిచింది. 3058 అడుగుల దూరాన్ని లాగి బాపట్ల జిల్లా మార్టూరుకు చెందిన తోట సుబ్బారావు ఎడ్ల జత రెండవ స్థానంలో నిలిచింది. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన నందిపాటి అభిరామ్ ఎడ్ల చేత 2817 అడుగుల దూరాన్ని లాగి మూడో స్థానంలో నిలిచింది. మంగళవారం రాత్రి సమయంలో నాలుగు పళ్ల ఎడ్ల జతలకు పోటీలు నిర్వహించారు. పది క్వింటాళ్ల బరువుతో 15 నిమిషాల వ్యవధిలో జరిగే పోటీలలో పది జతల ఎడ్లు పాల్గొన్నాయి. రాత్రి పొద్దుపోయే వరకు జరిగిన ఈ పోటీలలో నందిగామ పరిసర ప్రాంతాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్తహీనతను పటిష్టంగా ఎదుర్కోవాలి

**గుంటూరు వెస్ట్:** మహిళల్లో ముఖ్యంగా గర్భిణుల్లో, చిన్నారుల్లో రక్తహీనత నుంచి కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి కోరారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో అధికారుల సమావేశం మంగళవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రక్తహీనత ఉన్న మహిళలను గుర్తించి వారికి బర్త్ ప్లానింగ్‌తోపాటు సమీపంలోని పీహెచ్‌సీకి ట్యాగింగ్ చేయాలన్నారు. వారు ప్రతి రోజూ సమీపంలోని అంగన్‌వాడీలో పౌష్టికాహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి నెలా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8,9,10 తరగతులు పూర్తి చేసి న వారు తదుపరి తరగతుల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మన బడి నాడు–నేడులో భాగంగా అభివృద్ధి కోసం మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. జిల్లా వైద్యశాఖాధికారి ఏ శ్రావణ్‌బాబు, డీపీఎంఓ డాక్టర్ చుక్కా రత్నమన్ మోహన్, ఐసీడీఎస్ పీడీ మనోరంజని, డీఈఓ శైలజ పాల్గొన్నారు.

**వృద్ధులకు కంటి పరీక్షలు చేయాలి**

**గుంటూరు వెస్ట్:** వైఎస్సార్ కంటి వెలుగు మూడో విడత కార్యక్రమంలో 60 ఏళ్లు నిండిన వృద్ధులకు పరీక్షలు నిర్దేశించిన సమయంలోనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వీడియో సమావేశ మంది రంలో అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.